**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 2 ఆగస్టు, 2023.

**విద్యార్థులకు సనాతన ధర్మం కాదు సామాజిక స్పృహ కావాలి.**

**రాష్ట్ర ప్రభుత్వ సనాతన ధర్మ ప్రచారంపై సిపిఐ(యం)**

పాఠశాల నుండి కళాశాల స్థాయి వరకు సనాతన హిందూ ధర్మ ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. బిజెపి, ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో విద్యను కాషాయీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం గర్హనీయం. ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధం. వెంటనే ఉపసంహరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. విద్యార్థులలో సామాజిక స్పృహ, సేవా దృక్పథం పెంచే విధంగా సిలబస్, ప్రచారం ఉండాలని సిపిఐ(యం) కోరుతున్నది.

పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు అన్ని కులాలు, మతాలకు చెందినవారుంటారు. మనది లౌకిక రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధులై ఉంటామని ప్రమాణం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు పాఠశాలల్లో మతప్రచారం చేస్తామని ప్రకటించడం విద్యార్థుల మధ్య చిచ్చు రేపుతుంది. సామాజిక అశాంతికి దారితీస్తుంది.

ఇప్పటికే బిజెపి, ఆర్ఎస్ఎస్ రాష్ట్రంలో అవకాశం దొరికిన చోట మత ఘర్షణలు రెచ్చగొట్టడాన్ని చూస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారి ఒత్తిళ్ళకు లొంగి మతోన్మాదుల పట్ల మెతగ్గా వ్యవహరిస్తోంది. ఇప్పటికే విద్య వాణిజ్యపరం అయ్యింది. దానికి తోడు కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా బిజెపి, ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడవడం ప్రమాదకరం.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మత వైషమ్యాలను పెంచి సమైక్యతను దెబ్బతీస్తుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి